పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేది: 08.07.2014

రాష్ట్ర విభజన బిల్లులో నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ ద్వారా తెలంగాణకు ఇస్తామని చెప్పిన 4000 మేగా వాట్ల విద్యుత్‌ను వెంటనే తెలంగాణకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సూచించారు.

ఎన్‌టిపిసిఎల్ సిఎండి అరూప్ రాయ్ చౌదరి, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎన్ఎన్. మిశ్రా, టెక్నికల్ డైరెక్టర్ ఎకె.జా, దక్షిణ ప్రాంత ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వీలైనంత తొందర్లో 4000 వేల మె.వా. విద్యుత్‌ను తెలంగాణకు అందేలా చూసే చర్యలపై చర్చ జరిగింది. బొగ్గు, నీరు అందుబాటులో వుండే రామగుండంలోనే ఈ 4000 మె.వా విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించాలని కేసిఆర్ సూచించారు. ప్రస్తుతం రామగుండంలో వున్న ఎన్‌టిపిసి విస్తరణలో భాగంగా యూనిట్ అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. రామగుండం ప్రాంతంలో మైనింగ్ పూర్తయిన సింగరేణి భూములను ఎన్‌టిపిసి యూనిట్ స్థాపనకు కేటాయించాలని కేసిఆర్ ఆదేశించారు. వెంటనే డిపిఆర్ తయారు చేయాలని, 39 నెలల్లోనే మొదటి యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కేసిఆర్ సూచించారు. దీనికి విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును కూడా సింగరేణి గనుల నుంచే తీసుకోవాలని చెప్పారు. రామగుండంలోనే విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల ఉత్పత్తి వ్యయం కుడా బాగా తగ్గుతుందని కేసిఆర్ అన్నారు. బొగ్గు, నీరుతో పాటు మౌళిక సదుపాయాలు, విద్యుత్ సరఫరాకు కావలసిన లైన్స్ కూడా రామగుండంలో సిద్దంగా వున్న విషయం చర్చకు వచ్చింది.

ఈ సమావేశంలో ఇంకా జెన్‌కో చైర్మన్ డి.ప్రభాకర్ రావు, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ చంద్ర, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి నర్సింగ్‌రావు, సిఎంఒ అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్, ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

---